క్లుప్తంగా

ముగిసిన బ్రహ్మోత్సవాలు

చౌటుప్పల్ : మండల పరిధిలోని దేవలమ్మ నాగారం గ్రామంలోని ఆదిమహావిష్ణు దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం మహాపూర్ణాహుతి, గంగా పూజ, చక్ర తీర్థ స్నానం, వేద ఆశీర్వాదము, మంత్రపుష్పం, తీర్థప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్షుడు వరకాంతం జంగారెడ్డి, పుష్పలత పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన

రాజాపేట : మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలల విద్యార్థులకు మంగళవారం షీటీమ్, డయల్ 100, ర్యాగింగ్, బాల్యవివాహాలు, మూఢనమ్మకాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మూఢ నమ్మకాలను నమ్మొద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బూర్గు మహేందర్ రెడ్డి, మల్లెమాల పాల్గొన్నారు.

రైతుల పక్షపాతి సీఎం కేసీఆర్

రాజాపేట : రైతుల పక్షపాతి సీఎం కేసీఆర్ అని ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నాగిర్తి రాజిరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ ముఖ్యనాయకుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి, నాయకులు బిల్ల శ్రీను, సందిల భాస్కర్ గౌడ్, పల్లె సంతోష్ గౌడ్, కటుకం స్వామి, రేగు సిద్దులు, బెడిదె వీరేషం, ఎర్రగోకుల రాజు, చంద్రయ్య, మిట్ట కార్తీక్, గంధమల్ల రామస్వామి పాల్గొన్నారు.

11నుంచి క్రికెట్ పోటీలు

ఆత్మకూరు(ఎం): ఈ నెల 11 నుంచి మండలంలోని పుల్లాయిగూడెంలో ఆవుల నగేష్ జ్ఞాపకార్థం క్రికెట్ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను నిర్వహించనున్నట్లు ఫ్రెండ్స్ యూత్ సభ్యులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పూర్తి వివరాలకు 9398110392, 955 0966586 నంబర్లను సంప్రదించాలన్నారు.

స్కీం వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

భువనగిరిటౌన్ : స్కీం వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 6న నిరసన ప్రదర్శన చేపడుతున్నట్లు సీఐటీయూ జిల్లా కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి తెలిపారు. మంగళవారం భువనగిరి పట్టణంలోని సీఐటీయూ కార్యాలయంలో ఆ సంఘం ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కల్లూరి మల్లేశం, సత్యనారాయణ, సురేందర్, జహంగీర్ ఉన్నారు.

మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు వినతి

సంస్థాన్ నారాయణపురం: మునుగోడు నియోజకవర్గంలో గొల్ల కురుమల ఖాతాలో ప్రభుత్వం జమ చేసిన నగదుతో గొర్లు కొనుగోలు చేసేందుకు అవకాశం ఇవ్వాలని కోరుతూ మునుగోడు నియోజకవర్గ యాదవ సంఘం నాయకులు మంగళవారం మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను హైదరాబాదులో కలిసి వినతి పత్రం అందజేశారు. మంత్రిని కలిసిన వారిలో టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి ఐలయ్యయాదవ్, కుట్ల నర్సింహ, సత్తయ్య, ఐలయ్య, బచ్చనగోని సుభాష్, యాదయ్య జగన్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధిహామీ పథకం నిర్వీర్యం చేసేందుకు కుట్ర

రామన్నపేట : ఉపాధి పథకం నిర్వీర్యం చేసేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తుందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జెల్లెల పెంటయ్య, మండల అధ్యక్షుడు మేడబోయిన శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండలంలోని పలు గ్రామాల్లో వ్యవసాయ కార్మికసంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో వేముల సైదులు గుర్రం మంగమ్మ, పారిజాత, సునీత, సైదమ్మ, యాదయ్య, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న దీక్ష

వలిగొండ : మండలంలోని వేములకొండ గ్రామాన్ని నూతన మండలం చేయాలని డిమాండ్ చేస్తూ అఖిలపక్ష నాయకుల ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన దీక్ష మంగళవారం కొనసాగింది. కార్యక్రమంలో సామ రాంరెడ్డి, లక్ష్మి బాలయ్య, సంతోష్, వెంకన్న, సుదర్శన్, అంజయ్య, రసూల్, శంకరయ్య పాల్గొన్నారు.

నూతన కార్యవర్గ సభ్యులకు సన్మానం

యాదగిరిగుట్ట: మున్సిపాలిటీ పరిధిలోని కొత్త గుండ్లపల్లి గ్రామ గౌడ సంఘం నూతన కమిటీని పీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య మంగళవారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు గంధమల్ల ఉపేందర్‌గౌడ్, గుండ్లపల్లి హరిబాబు, వెంకటేష్, హేమేందర్, రమేష్, సంతోష్ ఉన్నారు.

ప్రవీణ్‌కుమార్‌కు సన్మానం

అడ్డగూడూరు : మండల వైద్యాధికారిగా బాధ్యతలు స్వీకరించిన ప్రవీణ్ కుమార్‌ను మంగళవారం మహా వారియర్స్ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల సైదులు ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ప్రవీన్, జయప్రకాష్, కరుణాకర్, అశోక్ పాల్గొన్నారు.

న్యాయం చేయాలి

తుర్కపల్లి : కలెక్టర్, రెవెన్యూ అధికారులు తనకు న్యాయం చేయాలని రైతు ఉదయ్ భాస్కర్ రావు కోరారు. మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మండలం కోనాపూర్‌లో తాను కొనుగోలు చేసిన భూమి మ్యూటేషన్ చేయాలని కోరుతూ పలుమార్లు తహసీల్దార్‌కు దరఖాస్తు చేసుకున్న పట్టించుకోవడం లేదని వాపోయారు. భూమి మ్యూటేషన్ చేయకపోవతే తహసీల్దార్ కార్యాలయం ఎదుట దీక్ష చేపడతానన్నారు.

సావిత్రీబాయి పూలేకు ఘన నివాళి



భువనగిరిటౌన్ : సావిత్రీబాయి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



ఆలేరు : సావిత్రీబాయి పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మహిళలు



మోత్కూరు : సావిత్రీబాయి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీసీ సంఘం నాయకులు



యాదగిరిగుట్టలో..



భూదాన్‌పోచంపల్లిలో..

భువనగిరి : పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో మంగళవారం సావిత్రీబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కా ర్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ రఘువెంకట సురేష్ కుమార్, ప్రిన్సిపల్ సుజాత, మంజుల, అనిత, భిక్షమయ్య, మధుసూదన్, జాన్‌పాల్, మల్లేష్, తిర్మల్, కౌసద్, అజ్మత్, శ్రీవాణి, నీలిమ, ప్రసన్న, మమత పాల్గొన్నారు. కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పీపుల్స్ మానిటరింగ్ కమిటీ రాష్ట్ర నాయకుడు సురుపంగ శివలింగం, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు కృష్ణ, ప్రజా నాట్య మండలి జిల్లా కార్యదర్శి ముత్యాలు, రాజేష్,హనుమంత్ పాల్గొన్నారు. టిమ్స్ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే జయంతిని నిర్వహించారు. ఏబీవీపీ భువనగిరి నగర శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని సాయి కృప కళాశాల, చైతన్య కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఏబీవీపీ నల్లగొండ విభాగ్ ఎస్ఎఫ్‌డీ కన్వీనర్ సామల సాయికుమార్, ప్రసన్న కుమారి, భవానీ, సంజన, శిరీష, సాయి పాల్గొన్నారు. ముత్తిరెడ్డిగూడెం, అనాజీపురం గ్రామాల్లో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ, ప్రధానోపాధ్యాయుడు లక్ష్మి, మురళి, శ్రీదేవి, నారాయణ, శ్రీనివాస్, మల్లేశం, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

భువనగిరిటౌన్ : పట్టణంలో సావిత్రీబాయి పూలే జయంతిని మంగళవారం వివిధ సంఘాలు, పార్టీల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు రావుల రాజు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో భువనగిరి ఎంపీపీ నరాల నిర్మలవెంకటస్వామి, టీపీసీసీ సభ్యుడు తంగళ్లపల్లి రవికుమార్ పాల్గొన్నారు. బీజేపీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో లక్ష్మీనారాయణ, ఉమశంకర్, మాయ దశరథ, చందా మహేందర్‌గుప్తా, బాలరాం, కపిల్ పాల్గొన్నారు. వైఎస్సార్ టీపీ ఆధ్వర్యంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు మహ్మద్ అతహార్ హాజరై పూలమాల వేసి నివాళులర్పించారు. టీఆర్ఎస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ జడల అమరేందర్‌గౌడ్, మున్సిపల్ చైర్మన్ అంజనేయులు, వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య పాల్గొన్నారు. కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్షుడు అన్నంపట్ల కృష్ణ, రాజేష్ పాల్గొన్నారు. డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేశం, దయ్యాల మల్లేశ్, సలీం, సందీప్, వివేక్, తరుణ్, బాలు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట: మహిళలకు సర్వ హక్కులుండాలని పోరాటం చేసిన వీరవనిత సావిత్రీబాయి పూలే అని బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు రచ్చ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం సావిత్రీబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కాదూరి అచ్చయ్య, జిల్లా అధ్యక్షురాలు సుధా, బొమ్మగాని రాజమణి, భారతమ్మ, చెడిదుపు లక్ష్మీ, రంగ రేఖ, బొజ్జ సాంబేష్, ఉమ, గుర్రం నర్సింహ, పోశెట్టి, రుక్కమ్మ, స్రవంతి, లత, జయమ్మ, మహేశ్వరి, నిర్మల, అనిత పాల్గొన్నారు.

ఆలేరు : పట్టణంలో వివిధ సంఘాలు, సంస్థల ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని సావిత్రీబాయి పూలే విగ్రహానికి మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. జిల్లా ఓబీసీ మహిళా విభాగం ఆధ్వర్యంలో బీసీ కాలనీలో ఏర్పాటు చేసిన ఆమె చిత్రపటానికి ఓబీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రచ్చ శ్రీనివాస్ పూలమాల వేసి నివాళులర్పించారు. భారతమ్మ, చెడుదూపు లక్ష్మి, రంగరేఖ, ఉమ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో మంగళవారం సావిత్రీబాయి జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి పగిళ్ల లింగారెడ్డి , గూడురు అంజిరెడ్డి, కోట రాంచంద్రారెడ్డి, మంచాల మధు, లక్ష్మయ్య, జగన్ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో మంగళవారం సావిత్రీబాయి పూలే జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపకుడు బుర్ర శ్రీనువాస్ గౌడ్, సర్పంచ్ జన్నాయికోడె నగేష్, బీసు చందర్ గౌడ్, మాజీ సర్పంచ్‌లు యాస లక్ష్మారెడ్డి, బుచ్చిరెడ్డి, భిక్షపతి, రచ్చ గోవర్ధన్, మల్లేశం గౌడ్, మల్లేశం, ఎలిమినేటి మురళికృష్ణ, బూడిద శేఖర్ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో మంగళవారం సావిత్రీబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి నాతి భిక్షపతి, కుమారస్వామి, రాంబాబు, గజరాజు కాశీనాథ్, లోడి వెంకటయ్య, నరేష్ పాల్గొన్నారు.

వలిగొండ : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో, బీఎస్పీ మండల కమిటీ, ఎస్ఎఫ్ఐ, , బీసీ సంఘం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో బీసీ సంఘం పట్టణ అధ్యక్షుడు నానచర్ల రమేష్, ఎండీ మహమ్మద్ అలీ, వెంకటేశ్వర్లు, దామోదర్, గుండు కృష్ణ, అజయ్, శంకర్, బాల్‌రాజు, వేముల నాగరాజు, విష్ణు, సిరి, పల్లెర్ల నరేష్, ఎమ్మె పాండు, మల్లేష్, అశోక్ పాల్గొన్నారు.

అడ్డగూడూరు : మండల కేంద్రంలో సావిత్రీబాయి పూలే జయతిని మంగళవారం బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో బుర్ర శ్రీనివాస్, వెంకటేశం, మత్స్యగిరి, లక్ష్మణ్, అనంతచారి, వెంకటయ్య పాల్గొన్నారు.

గుండాల : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం సావిత్రీబాయి పూలే జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిందం వరలక్ష్మీప్రకాష్, జిల్లా కోఆప్షన్ సభ్యుడు ఎండీ ఖలీల్, మండల కోఆప్షన్ సభ్యుడు ఎండీ.షర్ఫొద్దిన్, ఎంపీడీఓ జి.శ్రీనివాసులు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గిరివర్ధన్, అబ్బాస్, సీఆర్పీ లింగయ్య, శోభన్‌బాబు పాల్గొన్నారు.

రాజాపేట : మండల కేంద్రంలో సావిత్రీబాయి పూలే జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. సావిత్రీబాయి పూలే జయంతిని అధికారికంగా నిర్వహించాలని జూకంటి ప్రవీణ్ కుమార్ తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో రిటైర్డ్ ఎంఈఓ బల్ల దామోదర్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఊట్కూరి అశోక్ గౌడ్, రిటైర్డ్ ఉపాధ్యాయుడ సుదర్శన్, రాజు, మహేందర్ గౌడ్, మహిపాల్, సిద్దేశ్వర్, సిద్దులు, వేణు, ఉపేందర్, అశోక్, శంకర్, కనకయ్య పాల్గొన్నారు.

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలో మంగళవారం పలు సంఘాల ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే జయంతిని నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్, బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షుడు గడ్డం నర్సింహ, బొల్లు యాదగిరి, అనిల్‌కుమార్, పోచం సోమయ్య, నాగార్జున్‌రెడ్డి, గౌరు శ్రీనివాస్, శ్యాంసుందర్‌రెడ్డి, రాజు, మనోహర్, నర్సింహ, అంజయ్య, కందుకూరి నర్సింహ, రామచంద్రు, శ్రీను, యాదగిరి, ప్రభాకర్, రాములు పాల్గొన్నారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎ.వెంకటాచారి, కె.మమత, ఉప్పలయ్య, దుర్గాప్రసాద్, సత్తయ్య, మల్లేషం, శ్రీనివాసులు, యాదమ్మ, సుజాత, రేఖ, శ్వేత పాల్గొన్నారు.

మహిళలకు సన్మానం

సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలను పురస్కరించుకుని మంగళవారం హైదరాబాద్ రవీంద్ర భారతిలో సావిత్రీ బాయి పూలే ఉమెన్స్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో పలువురు మహిళలను ఘనంగా సన్మానించారు. మండలంలోని పాడిచేడు, ముశిపట్ల, మోత్కూరు చెందిన కాసోజు శంకరమ్మ, బిక్షకంటి సుధారాణి, బెజ్జంకి యామిని, చెడుపెల్లి రఘుపతిలను ఆ సంస్థ డైరెక్టర్ రమావత్‌రాజేందర్ శాలువా కప్పి జ్ఞాపికలను అందజేశారు.

చౌటుప్పల్ : మండల కేంద్రంలో సావిత్రీబాయి పూలే జయంతిని మంగళవారం ఎమ్మార్పీఎస్, ఐద్వా, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బోయ లింగస్వామి, నరేష్, శంకర్, బొడ్డు శ్రావణ్‌కుమార్, ఊదరి యాదయ్య, నర్సింహ, ప్రశాంత్, లింగస్వామి, శివ, రామేశ్వరి, రేష్మ, అండాలు, అనురాధ, సైదులు, బాలయ్య, సాలయ్య, స్వరూప, పద్మ, బాలరాజు పాల్గొన్నారు.

తుర్కపల్లి: మండల కేంద్రంలోని సీఐటీయూ కార్యలయంలో మంగళవారం సావిత్రీబాయి పూలే జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు పోతరాజు జహంగీర్, కొక్కొండ లింగయ్య, కలమ్మ, బాలు నాయక్ సీహెచ్ నరసింహ, రాములు పాల్గొన్నారు.

రామన్నపేట : రామన్నపేట ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలల్లో మంగళవారం సావిత్రీబాయి పూలే జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానాచార్యులు డాక్టర్ బెల్లి యాదయ్య, బుంగ సంజీవ తెలంగాణ ఉద్యమకారులఫోరం మండలఅధ్యక్షుడు ఎస్‌కే చాంద్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు రమాదేవి, ఇందిర, కాంతయ్య, వైస్‌ఎంపీపీ నాగటి ఉపేందర్, రాములు, రవికుమార్, ఉపేందర్, నిర్మల, రాధిక, కరుణ, కౌసర్‌బేగం, రాజేశ్వరి, మమత, సులోచన, కవిత, శ్వేత, నాగమణి, సత్యవతి, రజిత, జరినా, మల్లయ్య, కిషన్, మల్లయ్య, అనిల్, మల్లయ్య పాల్గొన్నారు.

న్యూఇయర్ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

భువనగిరి : పట్టణంలోని ఎంఈఓ కార్యాలయంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్‌ను మంగళవారం ఎంఈఓ నాగవర్ధన్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు రేపాక ఉమ, జైని వెంకటేశ్వర్లు, యాదగిరి, సైదులు, సంతోష, లింగయ్య పాల్గొన్నారు.

గుండాల : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ క్యాలెండర్, డైరీని మంగళవారం ఎంపీపీ తాండ్ర అమరావతి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిందం వరలక్ష్మి, ఎండీ.ఖలీల్, ఎండీ.షర్ఫొద్దిన్, అబ్బాస్, ఎంపీడీఓ జి.శ్రీనివాసులు, టీఎస్ యూటీఎఫ్ మండల అధ్యక్షుడు వెంకన్న, భాగ్యలక్ష్మి, రాజ్‌కుమార్, శ్రవణ్‌కుమార్, నర్సయ్య, జగన్ పాల్గొన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం పీఆర్‌టీయూ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శ్రీధర్, ఎఫ్ఎల్ఎన్ నోడల్ అధికారి శ్రవణ్‌కుమార్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు గిరివర్దన్, రాజు, బాలరాజు, శ్రీనివాస్‌రెడ్డి, రాములు పాల్గొన్నారు.

ఆలేరు : ఆలేరు ఎస్‌టీఓ కార్యాలయ ఆవరణలో తెలంగాణ ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల స్థానిక యూనిట్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంగళవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో హైదరాబాద్ డిప్యూటీ డైరెక్టర్ ఎంఎస్ సురేష్‌బాబు, ఆలేరు ఎస్‌టీఓ కట్ట శ్రీనివాసు, చింతకింది మల్లయ్య, రాములు, మల్లేశం, బాలరాజు, మధుసూదన్ పాల్గొన్నారు.

అడ్డగూడూరు : మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మంగళవారం తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయుల సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎంపీపీ దర్శనాల అంజయ్య ఆవిష్కరించారు. కార్యక్రమంలో కొమిరెల్లి భాస్కర్ రెడ్డి, శ్రీధర్, శ్రీనివాస్, శ్రీరామ్ శ్రీనివాస్ రవీందర్, కనకయ్య పాల్గొన్నారు.

మోత్కూరు : మోత్కూరు అంగడీబజార్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో పీఆర్‌టీయూ క్యాలెండర్, డైరీలను మంగళవారం ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటయ్య, మండల అధ్యక్ష, కార్యదర్శులు వెంకటేశ్వర్లు, సుధాకర్, రవీందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సుధీర్‌రెడ్డి, రాంప్రసాద్, కడారు నర్సయ్య, ప్రవీణ్‌కుమార్, వెంకటేశ్వరరావు, అండాళమ్మ, అంజయ్య పాల్గొన్నారు.

ఉచిత పశు వైద్యశిబిరం

చౌటుప్పల్ : మండలంలోని పీపల్‌పహాడ్‌లో మంగళవారం దివీస్ పరిశ్రమ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ రాణిరంగారెడ్డి, పశువైద్యాధికారి శ్రావణ్‌కుమార్, దివీస్ ప్రతినిధి వెంకటరాజు ఉన్నారు.

ఆలయ అభివృద్ధికి విరాళం

మోత్కూరు: మున్సిపల్ కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి మంగళవారం దాచారం గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు జినుకల ప్రవీణ్‌ఝాన్సీ దంపతులు రూ.లక్ష విరాళాన్ని మంగళవారం ఎగమాటి రాంరెడ్డికి అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సోలిపురం చంద్రారెడ్డి, పైళ్ల సోమిరెడ్డి, నర్సిరెడ్డి, కరుణాకర్‌రెడ్డి, రమేష్, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

మున్సిపాలిటీ అభివృద్ధికి కృషిచేస్తా : ఎమ్మెల్యే



మోత్కూరు : సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కిశోర్‌కుమార్

మోత్కూరు : మోత్కూరు మున్సిపాలిటీని దశలవారీగా అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. టీయూఎఫ్ఐడీసీ నిధులతో రూ.5 లక్షలతో జంగాల కాలనీలో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణం పనులకు, మున్సిపల్ నిధులు రూ.15 లక్షల వ్యయంతో కొనుగోలు చేసిన వైకుంఠ రథాన్ని మంగళవారం ప్రారంభించారు. అనంతరం పారిశుద్ధ్య సిబ్బందికి యూనిఫాం అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ తీపిరెడ్డి సావిత్రి, వైస్ చైర్మన్ వెంకటయ్య, కమిషనర్ శ్రీకాంత్, వార్డు కౌన్సిలర్లు కారుపోతుల శిరీష, గుర్రం కవిత, పురుగుల వెంకన్న, కల్యాణ్‌చక్రవర్తి, వనం స్వామి, విజయ, కుమారస్వామి, మలిపెద్ది రజిత, కోఆప్షన్ సభ్యులు గనగాని నర్సింహ, ఆనందమ్మ, మార్కెట్ కమిటీ చైర్మన్ యాకూబ్‌రెడ్డి, మాజీ చైర్మన్లు మేఘారెడ్డి, మహేంద్రనాథ్, సింగిల్‌విండో చైర్మన్ అశోక్‌రెడ్డి, వైస్ చైర్మన్ వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో పలువురి చేరిక

మున్సిపాలిటీ పరిధికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీకి నాయకులు, కార్యకర్తలు మంగళవారం తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారిలో బుంగపట్ల వజ్రమ్మ, యాదయ్య, కోక భిక్షం, పెద్ద ఎల్లయ్య, చుక్క లచ్చయ్య, గుగ్గిల్ల ఎల్లయ్య, గుగ్గిల్ల మల్లయ్య, మడూరి నర్సిరెడ్డి, మడూరి ప్రశాంత్ రెడ్డి, చుక్క నరేందర్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమేష్, పట్టణ అధ్యక్షుడు బి.కళ్యాణ్‌చక్రవర్తి, కోక భిక్షం, రచ్చ లక్ష్మీనర్సింహా రెడ్డి, చింతల విజయభాస్కర్‌రెడ్డి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ

మండలంలోని పనకబండ మాజీ సర్పంచ్ బత్తిని హన్మంతు కుమారుడు బత్తిని రాంబాబు, జర్నలిస్టు గుంటి అయిలయ్య తండ్రి గుంటి రామనర్సయ్య ఇటీవల మృతి చెందారు. మంగళవారం తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ ఆ కుటుంబాలను పరామర్శించారు. అయిలయ్యకు రూ.20 వేల ఆర్థికసాయాన్ని అందజేశారు.

ప్రారంభోత్సవ ఏర్పాట్ల పరిశీలన

అడ్డగూడూరు : మండల పరిధిలోని చౌల్లరామారం గ్రామ శివారులో నూతనంగా నిర్మించిన గోదాముల ప్రారంభోత్సవ ఏర్పాట్లను మంగళవారం ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 8న గోదాముల ప్రారంభోత్సవానికి మంత్రులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి ,వ్యసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి రానున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ దర్శనాల అంజయ్య, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి , మాజీ మార్కెట్ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్, సింగిల్ విండో చైర్మన్ పొన్నాల వెంకటేశ్వర్లు, పరమేశ్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఫీజు బకాయిలు విడుదల చేయాలని ధర్నా



వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

భువనగిరిటౌన్ : రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ఫీజు బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు పర్లపల్లి రవీందర్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ఫీజు బకాయిలు, స్కాలర్‌షిప్ బకాయిలు విడుదల చేయకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. విద్యార్థుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. అనంతరం ఇన్‌చార్జ్ అదనపు కలెక్టర్ ఎంవీ భూపాల్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాము, సాయిరాం, మహేష్, షూకుర్, గణేష్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పోరాటాల ఫలితమే వైద్య పోస్టుల భర్తీ

మోత్కూరు : బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన పోరాటాల ఫలితంగానే మోత్కూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రభుత్వం వైద్య పోస్టులను భర్తీ చేసిందని ఆ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. మంగళవారం ఆయన స్థానికంగా విలేకరులతో మాట్లాడారు. ఆస్పత్రిలో డాక్టర్ పోస్టులన్నీ ఖాళీగా ఉండడంతో రోగులు ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయించాల్సి వచ్చేందన్నారు. డాక్టర్లను నియామకం చేసిన వైద్యారోగ్య శాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఆయన వెంట బీసీ రిజర్వేషన్ సాధన సమితి పట్టణ అధ్యక్షులు మత్స్యగిరి, ఎంతోష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల అంతర్గత సామర్థ్యాలను వెలికితీయాలి



మోత్కూరు : బోధన సామగ్రి ప్రదర్శనను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కిశోర్‌కుమార్



అడ్డగూడూరు : మేళాను పరిశీలిస్తున్న ఎంపీపీ దర్శనాల అంజయ్య

మోత్కూరు : విద్యార్థుల అంతర్గత సామర్థ్యాలను వెలికి తీసే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని అంగడీబజార్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో మంగళవారం ఏర్పాటు చేసిన మండల స్థాయి బోధనాభ్యాసన సామగ్రి (తొలి మెట్టు) మేళాను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా టీచింగ్, లెర్నింగ్ మెటీరియల్స్ స్టాల్స్‌ను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ తీపిరెడ్డి సావిత్రి, వైస్ చైర్మన్ డి.వెంకటయ్య, మండల విద్యాధికారి వేపూరి శ్రీధర్, టీఎల్ఎం నోడల్ అధికారి మన్నె అగ్గిరాములు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు టి.అంజయ్య, శ్రీనివాస్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, రిసోర్స్ పర్సన్‌లు సుధాకర్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆలేరు : టీఎల్ఎంతో విద్యార్థులకు నాణ్యమైన బోధన అందుతుందని మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య అన్నారు. ఆలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి టీఎల్ఎం సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. అనంతరం సావిత్రీబాయి జయంతిని నిర్వహించారు. మహిళా ఉపాధ్యాయురాళ్లకు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మున్సిపల్ కమీషనర్ మారుతి ప్రసాదు, జ్ఞాన ప్రకాష్, రవీందర్ నాయక్, నారాయణ, రాంచంద్రయ్య, మల్లయ్య పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని జూలూరు గ్రామంలో మండలస్థాయి బోధనాభ్యాస సామగ్రి మేళా(టీఎల్ఎం)ను మంగళవారం ఎంపీపీ మాడ్గుల ప్రభాకర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ నాగవర్ధన్‌రెడ్డి, ఎఫ్ఎల్ఎన్ నోడల్ అధికారి, మేళా కన్వీనర్ ప్రభాకర్, కోకన్వీనర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పాక వెంకటేశ్‌యాదవ్, ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్‌రెడ్డి, సీహెచ్ వెంకట్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, పాదూరి సురేందర్‌రెడ్డి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

అడ్డగూడూరు : ఉపాధ్యాయులు అంకిత భావంతో బోధించాలని ఎంపీపీ దర్శనాల అంజయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అవరణలో మండల నోడల్ ఆఫీసర్ కృష్ణవేణి ఆధ్వర్యంలో బోధనాభ్యసన సామగ్రి ప్రదర్శనను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దర్శానాల అంజయ్య, ప్రధానోపాధ్యాయులు రహీమున్నీసా, పూలమ్మ, సర్పంచ్ నారగోని అంజయ్య , సీఆర్‌పీలు రాములు, రేఖ తదితరులు పాల్గొన్నారు.

గుండాల : టీఎల్ఎం మేళాతోనే విద్యార్థులకు గుణాత్మక విద్య అందుతుందని ఎంపీపీ తాండ్ర అమరావతి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టీఎల్ఎం మేళా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిందం వరలక్ష్మీప్రకాష్, జిల్లా కోఆప్షన్ సభ్యుడు ఎండీ.ఖలీల్, మండల కోఆప్షన్ సభ్యుడు ఎండీ షర్ఫొద్దిన్, ఎస్ఎంసీ చైర్మన్ ఎండీ.అబ్బాస్, తహసీల్దార్ జి.జ్యోతి, ఎంపీడీఓ శ్రీనివాసులు, ఎఫ్ఎల్ఎన్ నోడల్ అధికారి కె.శ్రవణ్‌కుమార్, ఎంఈఓ శ్రీధర్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గిరివర్ధన్, లింగయ్య పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: విద్యార్థులకు సులభంగా అర్థం చేసుకునేలా ఉపాధ్యాయుల బోధనకు ఎఫ్ఎల్ఎన్‌టీఎల్ఎం మేళా ఉపయోగపడుతుందని ఎంపీపీ గుత్త ఉమాదేవి అన్నారు. మండల స్థాయి టీచింగ్ లెర్నింగ్ మేళాను మంగళవారం ప్రారంభించినారు. డీఈఓ నారాయణరెడ్డి మేళాను పరిశీలించినారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ వీరమళ్ల భానుమతి, ఎంపీడీఓ రాములు, తహసీల్దార్ శ్రీనివాస్‌రాజు, సర్పంచ్ సికిలమెట్ల శ్రీహరి, ఎంపీటీసీ బచ్చనగోని గాలయ్య, నాగవర్ధన్‌రెడ్డి, శ్రవణ్‌కుమార్, హనుమంత్, వేణుగోపాల్, సురేందర్‌రెడ్డి, రమేష్, సుమిత్ర, ఉషారాణి, మమత, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట: గుణాత్మకమైన విద్యతోనే చైతన్యవంతమైన సమాజ నిర్మాణం జరుగుతుందని ఎంపీపీ చీర శ్రీశైలం, మున్సిపల్ చైర్‌పర్సన్ ఎరుకల సుధాహేమేందర్‌గౌడ్, జెడ్పీటీసీ తోటకూరి అనురాధబీరయ్య అన్నారు. తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా స్థానిక జెడ్పీ పాఠశాలలో బోధనభ్యాస సామాగ్రి ప్రదర్శన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. నోడల్ అధికారి కమాలాకర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంఈఓ కృష్ణ, ప్రభావతి, రవి, వెంకటేష్, రాంమోహన్, సంతోష్, హరిశంకర్, శ్రీను, మురళి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

మోటకొండూర్: మండలంలోని సికింద్రన గర్ గ్రామానికి చెందిన చిన్నబత్తిని సంధ్యారాణికి సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ. 30వేల చెక్కును మంగళవారం బీఆర్ఎస్ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు బొలగాని నాగమణిమోహన్‌గౌడ్, బాలయ్య, బొట్ల నర్సింహ, మల్లేష్, రమేష్, అయిలయ్య పాల్గొన్నారు.

గుండాల : మండలంలోని అనంతారం గ్రామానికి చెందిన ఆదిఅనూషకు ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.2 లక్షల ఎల్‌ఓసీని మంగళవారం ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు బొంగు శ్రీశైలం, బీఆర్ఎస్ నాయకులు కుమ్మరికుంట్ల రవీందర్, ఎండీ.హమీద్, భోజరాజు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బస్సు సర్వీస్‌ను పునరుద్ధరించాలి

మోత్కూరు : మండలంలోని పాలడుగు గ్రామానికి వెళ్లే యాదగిరిగుట్ట డిపో ఆర్టీసీ నైట్ హాల్ట్ బస్సును పునరుద్ధరించాలని కోరుతూ పలువురు గ్రామస్తులు మంగళవారం గుట్ట డిపో మేనేజర్‌కు పాలడుగు గ్రామస్తులు వినతి పత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో జి.మధుసూదన్, జితేందర్‌రెడ్డి పలువురు నాయకులు తదతరులు పాల్గొన్నారు.

నేడు టీఎల్ఎం మేళా

భువనగిరి : తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల స్థాయి టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ ప్రదర్శన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంఈఓ నాగవర్ధన్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలస్థాయి నుంచి జిల్లా స్థాయికి 20 ప్రదర్శనలు ఎంపిక చేస్తామన్నారు.

మంత్రులకు ఘన స్వాగతం

చౌటుప్పల్ : చౌటుప్పల్‌లోని ప్రభుత్వ ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన డయాలసిస్ సెంటర్ ప్రారంభోత్సవానికి వచ్చిన రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు, విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి, ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిలకు మంగళవారం బీఆర్ఎస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం వివిధ సమస్యలకు సంబంధించిన వినతిపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్, సింగిల్‌విండో చైర్మన్లు వెన్‌రెడ్డి రాజు, చింతల దామోదర్‌రెడ్డి, పార్టీ పట్టణ, మండల అధ్యక్షుడు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, గిర్కటి నిరంజన్, గుండెబోయిన అయోధ్య, నవీన్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, శ్రీనివాస్, డిల్లీ మాధవరెడ్డి, మల్లేష్, బీమిడి రాంరెడ్డి, వెంకటేష్, బొడిగె బాలకృష్ణ, పరమేష్, తొర్పునూరి నర్సింహ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.